నేటి నుంచి మహిళా అభ్యర్థినులకు శారీరక దారుఢ్య పరీక్షలు

విశాలాంధ్ర – ఎచ్చెర్ల : పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో భాగంగా ఎచ్చెర్లలోని సాయుధ పోలీసు మైదానంలో ఈ నెల 3,4 తేదీల్లో మహిళా అభ్యర్థినులకు శారీరక దారఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్టు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. జిల్లాలో 1,175 మ ది మహిళా అభ్యర్థినులు ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణులై శారీరక దారుఢ్య పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. వీరికి రెండు రోజుల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మూడో రోజు గురువారం శారీరక దారుఢ్య పరీక్షలకు 613 మంది హాజరుకాగా, 339 మంది హాజరై 214 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ నెల 6వ తేదీ నుంచి పురుష అభ్యర్థులకు యథావిధిగా శారీరక దారుఢ్య పరీ క్షలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా మహిళా అభ్యర్థినుల ఎంపిక ప్రక్రియ విధుల్లో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు నిర్వహించారు.

విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర – శ్రీకాకుళం: అంగన్వాడి కేంద్రాలను ఆయా సిడిపివోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల పనితీరు గురించి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతి శ్రీ, సంబంధిత సీడీపీఓలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు సకాలంలో పాలు, గుడ్లు పంపిణీ జరగాలని, ముఖ్యంగా గర్భిణీలు, పిల్లలలో పోషకాహార లోపం లేకుండా చూడాలని, అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్లు తాగినీటి సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ విషయంలో గ్రామీణ నీటి పారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమన్వయం చేసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు తప్పనిసరిగా చేపట్టాలని, ఈ విషయంలో వెనకబడ్డ సిడిపిఓలు పనితీరు మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టడానికి గ్రామస్థాయి, మండల స్థాయిలలో నిర్వహించబోయే సమావేశాలు అవగాహన కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేసి తనకు సమర్పించాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన సాక్ష్యం అంగన్వాడి కేంద్రాలలో ఇంకుడు గుంతలు, ఇతర సామాగ్రి పంపిణీ పనులను వెంటనే పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ సిడిపిఓ, సూపర్వైజర్లు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించి నిర్లక్ష్యంగా ఉన్న కేంద్రాల కార్యకర్తల మీద చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐసిడిఎస్ లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది అంకితభావం, చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. టి.హెచ్.ఆర్ నూరు శాతం లబ్దిదారుడికి కి అందేటట్టుగా చూడాలని, మాతా, శిశు మరణాల నియంత్రణ దిశగా పని చేయాలన్నారు.

సోంపేటలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర – సోంపేట: జిల్లాలో కొత్తగా నిర్మించదలచిన పోర్టుకు పలాస ప్రాంతంలో ఎదురవుతున్న నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో ఇందుకు అనువైన ప్రాంతాన్ని అధికారులు సోంపేట మండలంలో పరిశీలించారు. పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ ఆధ్వర్యంలో సోంపేట తహశీల్దార్ అప్పలస్వామి, విఎస్‌టి శశిభూషణ్, విఎస్‌కె కుమారి తదితరులు మండలంలో బారువ, లక్కవరం, పలాసపురం, కొర్లాం, బారువపేట గ్రామాల పరిధిలో గల బీల ప్రాంతంతో పాటు జిరాయితీ ప్రాంతాన్ని పరిశీలించారు.

ఎయిర్‌పోర్టు నిర్మాణా నికి సుమారు వెయ్యి ఎకరాల భూమి అవసరమ వుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ స్థాయిలో అవసరమైన భూమి ప్రైవేటుగా లభించే అవకాశాలు ఎంత మేరకు ఉంటాయో అన్నది అలా ఉంచితే ప్రభుత్వం వైపు

నుంచి సమకూర్చేందుకు బీల ప్రాంతంలోనే ప్రభుత్వం పెద్ద విస్తీర్ణంలో ఖాళీ భూమి కనిపిస్తోంది. పైన పేర్కొన్న గ్రామాల పరిధిలో ప్రభుత్వానికి చెందిన బీల ప్రాంతం భూమి సుమారు వెయ్యి ఎకరాల వరకు ప్రస్తుతం ఖాళీగానే ఉన్నప్పటికీ ఈ భూములన్నీ గతంలో థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం ఎన్‌సిసి కంపెనీకి విక్రయించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం బీల ప్రాంత భూములు ఎన్‌సిసి కంపెనీ చేతుల్లో ఉన్నాయి. అయితే ఈ భూములను రొయ్యల చెరువుల ఏర్పాటు ద్వారా వినియోగంలోకి తెచ్చేందుకు కొద్ది కాలం క్రితం ప్రయత్నించినప్పటికీ సోంపేట పర్యావరణ పరిరక్షణ సంఘం అడ్డుపడడంతో ఆ ప్రయత్నం కూడా విరమించుకున్నారు.

మరోవైపు చిత్తడి నేలలో కూడిన బీల ప్రాంతాన్ని ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన నేలలుగా గుర్తించి ఆ భూములను ఎటు వంటి అవసరాలకు ఉపయోగించకుండా యధా విధిగానే ఉంచాలని గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు వెలువరించిన విషయం తెల్సిందే. ఎన్‌సిసి కంపెనీకి సోంపేట పర్యావరణ పరిరక్షణ సంఘానికి మధ్య ఈ భూములపై ఉన్నత స్థాయి కోర్టులలో ఇంకా న్యాయ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి.

అప్పుల ద్వారా సంపద సృష్టిస్తున్న చంద్రబాబు

- తాజాగా ఏపీఎండీసీ ద్వారా 5000 కోట్లు అప్పు
- హామీలు నెరవేర్చకుండా అప్పులు ఎందుకు..?
- వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్

విశాలాంధ్ర–ఆమదాలవలస: సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానంటూ బీరాలు పలికి ఓట్లు దండుకున్న చంద్రబాబు అధి కారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే లక్ష కోట్లు అప్పు చేశారని, తాజాగా ఏపీఎండీసీ ద్వారా 5000 కోట్లు అప్పు చెయదానికి కార్పొరేషన్‌కు అనుమతి మంజూరు చేశారని ఆమదాలవలస నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. గురువారం ఆమదాలవలసలో గల వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లా డుతూ 2019–24 మధ్య జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కార్పొరేషన్ల ద్వారా లక్షల కోట్లు అప్పులు తెచ్చారని ఊరూరా తిరిగి తన ఎల్లో మీడియా ద్వారా విష ప్రచారం చేయించిన చంద్రబాబు ఇప్పుడు వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా కనీసం 5000 కోట్లు అప్పు చేయమని జీఓ నెంబర్ 97, తేదీ:26-12-2024 ద్వారా సంస్థకు చంద్రబాబు అనుమతులు జారీ చేశారు అని అన్నారు.

ఇలా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి, పేదవాడికి ఇచ్చిన హామీలను ఒక్కటికూడా నెరవేర్చకుండా ఈ డబ్బునంతా అమరావతిలో పెట్టి చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాన్ని అభివృద్ధి చేసు కుంటున్నారని రవికుమార్ అన్నారు. చంద్రబాబు విజనరి అని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మిన మేధావులు, విద్యావంతులు ఇప్పటికయినా చంద్రబాబు మోసాన్ని అర్థం చేసుకోవాలని రవికుమార్ కోరారు కోరారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఇంటెలెక్చుయల్ విభాగం అధ్యక్షులు కొప్పుల ఈశ్వరరావు, పాల్గొన్నారు.

లిఖితపూర్వకంగా ఫిర్యాదు వస్తే పాఠశాల నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపిస్తాం

పలాస ఎమ్మెల్యే శిరీషా

విశాలాంధ్ర – వజ్రపుకొత్తూరు : వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడు నేడు పథకం కింద కోటి 20 లక్షల రూపాయలు అక్కుపల్లి ఉన్నత పాఠశాలకు మంజూరయ్యాయని, ఈ నిధులు దుర్వినియోగంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు వస్తే విచారణ చేడతామని పలాస ఎమ్మెల్యే శిరీషా అన్నారు. గురువారం అక్కుపల్లి ఉన్నత పాఠశాల శ్లాబ్ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిపై అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు సూరాడ మోహనరావు, మాజీ ఎంపిపి సూరాడ భారతి, ప్రధానోపాధ్యాయులు జగన్నాధం,సర్పంచ్ ప్రతినిధి లండ రామలింగం, శ్రీరామా సేవా సంఘం అధ్యక్షులు మోస వరప్రసాద్, సింగుపల్లి బాలక్రిష్ణ, బర్రి పురుషోత్తం, పాఠశాల చైర్మన్ ఇందిరాప్రియదర్శినిలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి యాజమాన్య కమిటీ చైర్మన్‌లు కీలకం: డా. బెందాళం

విశాలాంధ్ర–కవిటి: పాఠశాల అభివృద్ధికి యాజమాన్య కమిటీ చైర్మన్లు కీలకమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని

మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అవ్వాలి అంటే పాఠశాల యాజమాన్యంతో మాత్రమే సాధ్యమని, విద్యా ప్రగతి కి దోహదమని అన్నారు. యాజమాన్య కమిటీ చైర్మన్లు వారి విధులు, బాధ్యతలు గూర్చి మండల విద్యాశాఖాధికారులు ధనుంజయ మజ్జి, కె.చిట్టిబాబులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ జెడ్పిటిసి రమేష్,రి సోర్స్ పర్సన్స్ త్రిలోచనా బిసాయి, సీతంనాయుడు, మనోజ్, భారతి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కమిటీ చైర్మన్లు బాధ్యతగా పని చేయాలి

విశాలాంధ్ర – కొత్తూరు: ఎంతో నమ్మకంతో స్కూల్ కమిటీ చైర్మన్‌లుగా, సభ్యులుగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారని మీ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని వైఎస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాద్‌రావు అన్నారు. మండలంలో స్కూల్ కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ స్కూల్స్‌ని ప్రైవేట్‌తో పోటీ పడే విధంగా తయారు చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్కూల్ పిల్లల కోసం భోజన సదుపాయం, పాఠ్య పుస్తకాల గురించి పాఠశాలలో సదుపాయాలు గురించి అడిగి తెలు సుకునే హక్కులు ఉన్నాయని చైర్మన్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు, చైర్మన్లు పాల్గొన్నారు.

పెన్నులు, పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర – సంతబొమ్మాళి: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, పూలమాలలు, సన్మానాలు కాకుండా, అదే డబ్బులతో పేద విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు ఇస్తే బాగుంటుందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చంనాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు తంగి రమణ పంపిణీ చేసారు. సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం ఎంపీపీ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు, గ్రామస్తులు ఉన్నారు.

ఉప ఖజానాకు లైఫ్ సర్టిఫికేట్‌లు అందజేత

విశాలాంధ్ర – శ్రీకాకుళం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లు జిల్లా ఖజానాలో అలాగే అన్ని ఉప ఖజానాలలోను ప్రారంభించడం జరిగిందని సీహెచ్.రవి కుమార్, డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఖజానా, శ్రీకాకుళం వారు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్స్ జనవరి 2025 ఒకటవ తేదీ నుండి ఫిబ్రవరి 2025, 28 తేదీ వరకు మాత్రమే ఆన్‌లైన్ (సీఎఫ్ఎంఎస్) లో పెన్షన్ సొంత లాగిన్ ద్వారా లేదా ఎన్ఐసీ జీవన్ ప్రమన్ ద్వారా)లో సబ్మిట్ చేయాలని, పొరపాటున నవంబరు 2024, డిశంబరు 2024 నెలల్లో లైఫ్ సర్టిఫికేట్ ఇచ్చిన దానిని తీసుకొనబదు.

ఇలా ఇచ్చినవారు మరల జనవరి–2025 లేదా ఫిబ్రవరి–2025 లో ఇవ్వవలసిందేనని, పెన్షనర్ రాష్ట్రంలో ఏ ప్రాంతంలో నైనా ఉన్నప్పటికీ తనకు దగ్గర్లో నున్న సబ్ ట్రెజరీ ఆఫీసులో లైఫ్ సర్టిఫికేట్ సబ్‌మిట్ చేసే వెసులుబాటు ఉందన్నారు. అలాగే పెన్షనర్ కు ఆండ్రాయిడ్ ఫోన్ గాని ఉన్న ఎడల దానిలో ఎన్ఐసీ జీవన్ ప్రమాణ యాప్ అలాగే ఆధార్ ఫేస్ రికగ్నైజర్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుని ఇంటి వద్దనే లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయవచ్చు అన్నారు. ఉద్యోగం చేస్తూ పింఛను పొందుతున్న వారు, జీవో 315 ప్రకారం పింఛను పొందుతున్న అవివాహిత / విడో వారు, మైనర్ పెన్షన్ పొందుతున్న వారు, మరలా వివాహము చేసుకున్న వారు నేరుగా సంబంధిత ఉప ఖజానా అధికారులకు లైఫ్ సర్టిఫికెట్‌తోపాటుగా మరికొన్ని సర్టిఫికెట్లు అందజేయాలని సీహెచ్.రవి కుమార్ తెలియజేశారు.

రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాము ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర – రణస్థలం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా గురజాపు రాము పదవి ప్రమాణస్వీకార కార్యక్రమం విజయవాడ బీసీ భవనం గొల్లపూడి రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమరి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్యే గల్లా మాధవి రజక కార్పొరేషన్ చైర్మన్ సి.సావిత్రి

సంక్షేమంలో జరిగింది. ఈ కార్యక్రమం 15మంది డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. రజకుల కోసం ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తూ వారి అభ్యున్నతికి చేసిన కృషికి ఈ పదవిని కూటమి ప్రభుత్వం కట్టబెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరపు శంకర్, సోపేటి రామారావు, జొన్నాడ భాస్కర్, దమరసింగ్, మహాలక్ష్ము, యల్లాజీ శంకర్, కొండబాబు ఉన్నారు.

వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర–ఎచ్చెర్ల: కుశాలపురం గ్రామానికి చెందిన పైడి వరహాలమ్మ (67) ఇంటికి సమీపంలోని వ్యవసాయ బావిలో పడి మృతిచెం దింది. ఎస్ఐ వి. సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరహాలమ్మ ఒంటరిగానే ఓ ఇంట్లో నివాసముంటుంది. బుధవారం రాత్రి సమయంలో ఈ ఘటన జరిగిందని, గురువారం ఉదయం గ్రామస్థులు బావిలో పడిన మహిళను గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వరహాలమ్మ మెడలో ఉన్న బంగారు తాడు కన్పించలేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. మృతురాలికి ముగ్గురు కుమారులు అమ్మిన్నాయుడు, చంద్రరావు, మురళి, కుమార్తె పద్మజ ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పోస్ట్ డాక్టరేట్ చేసిన ఐతమ్ అధ్యాపకులు

విశాలాంధ్ర–టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు పిహెచ్ అనంతరం చేసే పోస్ట్ డాక్టరేట్ కోర్సులను పూర్తి చేశారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు గురువారం తెలిపారు. మెకానికల్ విభాగంలో హెచ్ఐడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పల్లి శ్రీహరి ఎన్హేన్సింగ్ రెయిల్ వెహికల్ సేఫ్టీ విత్ ఎ–1 డ్రైవెన్ కొప్లెర్ డైనమిక్స్' అనే అంశంపై ప్రొఫెసర్ సునిల్ కె.శర్మ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు జర్మనీ డ్రెస్టన్ యూనివర్శిటీ ఈ పిడిఎఫ్ డిగ్రీని ప్రధానం చేసిందన్నారు. అలాగే ఈసిఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వైశ్యరాజు లోకేష్ రాజు సినర్జింగ్ బ్లాక్ చైన్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఫర్ అడ్వాన్స్ ఇంటర్నెట్ ఆఫ్ వెహికల్స్– రోడ్ ట్రాఫిక్ అండ్వెహికల్ హిండ్రెన్స్ ఎస్టిమేషన్ అనే అంశంపై ప్రొఫెసర్ శివనేసన్ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు సింగపూర్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ పిడిఎఫ్ డిగ్రీని జారీ చేసిందని డైరెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ పి.శ్రీహరి, డాక్టర్ వి.లోకేష్ రాజులను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆరెన్డీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, ఈసిఈ హెచ్ఐఓడి డాక్టర్ వి.అశోక్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర – ఎచ్చెర్ల: విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు, ఇతర మరమ్మతుల కోసం ఎచ్చెర్ల 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో కొన్ని గ్రామాలకు శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నామని ఈఈ పి.యోగేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఫరీద్ పేట ఫీడర్, 11 కేవీ కేశవరావుపేట, లింగాలపేట, ఎస్ఎంపురం గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

డీలర్ పోస్టుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరణ

– రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష

విశాలాంధ్ర – శ్రీకాకుళం టౌన్: శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ పరిధిలో చౌక ధరల దుకాణాల డీలర్ పదవికి అభ్యర్థుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయి ప్రత్యూష గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 107 చౌకధరల దుకాణం డీలర్ పదవికి 2వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయగా దరఖాస్తులు స్వీకరణకు జనవరి 23న సాయంత్రం 5 గంటల లోపు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. హాల్ టికెట్లు జనవరి 31న జారీ చేయడం జరుగుతుందని, రాత పరీక్ష ఫిబ్రవరి 5న ఉంటుందన్నారు. రాత పరీక్ష ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (పురుషుల) ఉంటుందని, ఫిబ్రవరి 9న మౌఖిక పరీక్ష/ఇంటర్వ్యూ ఆర్డీఓ, శ్రీకాకుళం కార్యాలయంలో ఉంటుందని వెల్లడించారు. రాత పరీక్ష ఇంట ర్వ్యూ చౌకధరల దుకాణాలలో నిర్వహించే రికార్డులు, ఈ– పీడీఎస్, ఎస్సీ, ఈ. పి ఓ ఎస్, ఎండియు, తదితర వాటిపై ఉంటుందని చెప్పారు. మౌఖిక పరీక్షకు ఇంటర్వ్యూకు 100 మార్కులు ఉంటాయ న్నారు. ఎంపికైన అభ్యర్థికి పైన పేర్కొన్న /సూచించిన విధంగా కనీసం 40 మార్కులు /100 మార్కులు సాధించాలని పేర్కొన్నారు. రాత పరీక్ష 80 మార్కులకు ఉంటుందని వివ రించారు. కనీసం బోర్డ్ ఆఫ్ ఇంట ర్మీడియట్ నిర్వహించిన ఇంటర్మీ డియట్ పరీక్షలో ఉత్తీర్ణత పరిగణించ బడుతుందన్నారు. కనీస సాధారణ విద్యార్హత కలిగిన అభ్యర్థి ఎవరూ దరఖాస్తు చేయని యెడల బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ నిర్వహించిన పరీక్షలో విఫలమైన అభ్యర్థులను ఖాళీకి దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. అభ్యర్థులు 18 సంవత్సరాలు వయసు నిండి ఉండాలని, దరఖాస్తు తేదీ నాటికి 40 ఏళ్ల దాటకూడదని, చౌకధరల దుకాణం ఉన్న గ్రామ పంచాయితీ లేదా మున్సిపల్ పరిధిలోనే అభ్యర్థి నివాసం అయి ఉండాలని పేర్కొన్నారు. పి.హెచ్. అభ్యర్థి అయినచో చౌక ధరల దుకాణం ఉన్న మండలంలో నివాసి అయి ఉండాలని వివరించారు. మొత్తం 112 పోస్టులు ఖాళీలు ఉండగా ఇందులో 107 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు. 5 పోస్టులు కోర్టులో ఉన్నట్లు వివరించారు.

గ్రామసభలో ప్రశ్నల వర్షం

విశాలాంధ్ర–నరసన్నపేట: స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ కళా మండపంపై గురువారం గ్రామ సభ నిర్వహించారు. పంచాయితీ ఈ.ఓ, పి.ద్రాక్షాయిణి అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామ సభలో మాజీ ఎంపిటిసి జామి వెంకటరావు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ గతంలో వైసిపి హాయాంలో సుమారు 1078ఇళ్లను మంజూరు చేశారని, దీనిలో ఎన్ని ఇళ్ళు నిర్మాణం చేశారని గృహనిర్మాణ శాఖకు అధికారులకు ప్రశ్నించగా, ఖాళీ స్థలాలు 243ఉన్నాయని, వీటిలో ఇంతవరకూ ఎటువంటి నిర్మాణాలు జరగలేదని, మిగతా ఇళ్ళు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు, పంచాయితీ ఈ.ఓను అడిగి విద్యుత్ స్థంభాలు వేయాలని, అలాకాకుండా మురుగునీటి కాల్వలు, రహదారులు త్రవ్వి స్థంభాలు వేస్తున్నారని అన్నారు. ఇకమీదట ఈవో అనుమతి లేకుండా స్థంభాలు వేయరాదని కోరారు. అంతేకాక వీధుల్లో నిర్మాణం చేసిన సిమ్మెంటు రహదారులను, రహదారులు, భవనాల శాఖకు చెందిన రహదారుల మధ్య గోతులు ఉండవలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ గోతులను పంచాయితీ తీర్మానం పెట్టి పూడ్చాలన్నారు. ఇక అంగన్వాడీ విషయకికొస్తే చిన్నారులకు ఇచ్చే గుడ్డు సైజు తగ్గుతున్నాయని, అలాగే పౌష్టికాహారం బాగోలేకపోతే వెంటనే పి.ఓ దృష్టిలో పెట్టాలని తెలిపారు. దీనివలన గుడ్లును సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు లాభపడతా దన్నారు. దీనితో పాటు పంచాయితీ పరిధిలో నిర్మాణం చేసే సిసి రహదారులు లేని వీధుల్లో నిర్మించాలని, రోడ్డు మీద రోడ్డు వేయరాదన్నారు. పై సమస్యలపై స్పందించిన అధికారులు తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, ఎంపిడిఓ, బి.మధుసూధనరావు, ఎంఈవో, యు.శాంతారావు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర–మందస: రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు జిల్లా జట్టు ఎంపికలు పలాస క్రీడా మైదానంలో జరిగాయి. ఇందులో ఎంపికైన వారు ఇదే క్రీడా మైదానంలో ఈ నెల 11, 12వ తేదీల్లో జరగనున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ కోశాధికారి పి.తవిటయ్య తెలిపారు. బాలుర విభాగంలో పి.జగదీష్ బెహరా, బి.ఉదయ్, బి.సిద్దార్థ, కె.ప్రవీణ్‌కుమార్, స్టాండ్ బైగా కె.జయంత్, టి.వెంకటేష్, బాలికల విభాగంలో పి.శ్రావణిపాత్రో, వై.వరలక్ష్మీ, కె.వసుందర, ఎన్.దివ్య, స్టాండ్ బైగా పి.కావ్యశ్రీ, డి.రమ్యలు ఎంపికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘ సాంకేతిక కమిటీ చైర్మన్ కె.హరిబాబు, జిల్లా టెన్నికాయిట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లా సంతోష్‌కుమార్, ఎస్.వి.జోగారావు, ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు ఎం.టి.చిట్టిబాబు, క్రీడా ప్రోత్సాహకుడు మల్లా భద్రయ్య, న్యాయ నిర్ణేతలు బి.తిరుమల, ఎం.దామోదర్,

సి.హెచ్.తారకేశ్వరరావు, ఎం.మణికంత, ఎం.దిలీప్‌లు పాల్గొన్నారు.

నిజాయితీకి మారుపేరు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు

విశాలాంధ్ర–జలుమూరు: స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల కాలంలో సమితి అధ్యక్షులుగా, సర్పంచ్, జడ్పిటిసి సభ్యులుగా, శాసనసభ్యులుగా పరిపాలన సాగించిన పాతపట్నం మండలం లాబర గ్రామానికి చెందిన కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు ధర్మాన నారాయణ రావు నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలిచారు. ఓల్డ్ ఎంఏ చదువుకుని ఉన్నతమైన కుటుంబంలో జన్మించిన ఆయన రాజకీయాల్లో ఎంతో గుర్తింపు పొందిన ఆయన నేటికి సొంత కారు పక్కా ఇల్లు లేకపోవడం ఆశ్చర్యకరం. సర్పంచ్ మండల అధ్యక్షులు ఇటువంటి పదవులు చేపట్టిన వారే ఎంతో హుందాగా కాలం గడుపుతున్న ఈ రోజుల్లో సామాన్య మారుమూల గ్రామంలో తన స్వగ్రామంలో కాలక్షేపం చేస్తూ వచ్చి వెళ్లే వారికి ఆనందంగా పలకరిస్తూ నేటికి నిరాడంబర జీవితం గడుపుతున్న ఇటువంటి నేతలను ప్రస్తుత నేతలు యువకులు యోచించవలసిన పని ఎంతో ఉందని పలువురు పెద్దలు అభిప్రాయ వ్యక్తపరిచారు.

ప్రస్తుతం 80 ఏళ్ల వయసు దాటినా ఆయన పనులు ఆయన చేసుకోవడం విశేషం. ఎక్కడ పనులు పైన బయటికి వెళ్తే ఆటోలో వెళ్ళడమే ఆయన ప్రత్యేకత ఇటువంటి నేతలు మన ఆంధ్రప్రదేశ్లో మన ప్రాంతంలో ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమని పలు అభిప్రాయ వ్యక్తపరిచారు.

గొల్లగండిలో విద్యుత్ మరమ్మతులు ప్రారంభం

విశాలాంధ్ర-సోంపేట : గొల్లగండి పంచాయతీ పరిధిలో గల గొల్లగండి, చేపల గొల్లగండి, రామయ్యపట్నం గ్రామాల్లో విద్యుత్ పరికరాలు శిధిలావస్థకు చేరి తరచూ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఇటీవల ఆ పంచాయతీకి చెందిన జనసేన పార్టీ నేత, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు గండుపల్లి చిన్నరాజారావు అర్జీ మేరకు విద్యుత్‌శాఖ సిబ్బంది గురువారం నుంచి మరమ్మతులు పనులు ప్రారంభించారు. చిన్నరాజారావు పర్యవేక్షణలో గొల్లగండి గ్రామంలో 20 స్తంభాలు, కేబుల్స్ పూర్తిగా పాడైపోయినట్లు గమనించారు. విద్యుత్ సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నట్లు చిన్న రాజారావు తెలిపారు.

రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకే అభిప్రాయ సేకరణ

- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు
- శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రపంచం మొత్తానికి వెలుగు నిచ్చే దేవుడు సూర్యాభగవానుడని, ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు పండగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని అభిప్రాయ సేకరణ నిర్వహించడానికి ముఖ్య కారణమని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం భక్తుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించే కార్యక్రమానికి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అధ్యక్షత వహించి భక్తుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించడం కోసమే ఈ కార్యక్రమాని అన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ అరసవల్లి రథసప్తమి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించినందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, దేవాదాయశాఖా మంత్రి రామ్ నారాయణరెడ్డి కి, కేంద్ర మంత్రి వర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు కి ఈ ఘనత దక్కిందన్నారు. ఈ మూడు రోజులు పండగలా చేసుకోవడాని ప్రజలు అందరూ సహకరించాలన్నారు. ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో రథసప్తమి జరగనున్న నేపథ్యంలో వేడుకలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం అయిందన్నారు. మూడు రోజులు పండగలలో భాగంగా ఫిబ్రవరి 2వ తేది శోభా యాత్రతో ఉత్సవ వేడుకలు ప్రారంభం కానున్నాయి. నిర్వహణకు అందరి సలహాలు సూచనలతో తీసుకోవడం జరుగుతుందని. ఆ శోభా యాత్రలో శ్రీకాకుళం జిల్లాలో ఉన్న సాంస్కృతి, సంప్రదాయం ఉంటుందని, సాయంత్రం పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడా పోటీలో మునిసిపల్ హై స్కూల్ మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఫిబ్రవరి 03వ తేదీన సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో సౌర యాగం, నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ రోజు శ్రీకాకుళం జిల్లా చరిత్రతో కూడిన లెజర్ షో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మన దేవాలయాలు అభివృద్ధి చెందిన నాడే మనం అభివృద్ధి చెందుతాం. శ్రీకూర్మం శ్వేత పుష్కరణ ఆధునికరణకు 10 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కార్యాలయాలు, షాప్ లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం తోపాటు విద్యుత్ అలంకరణ చేయాలన్నారు. డచ్ బిల్డింగ్ దగ్గర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇది భక్తులకు వినోదం అందించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగర సుందరీకరణకు సంబంధించి మున్సిపాలిటీకి రెండు కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిర్దేశిత సమయంలో ప్రోటోకాల్ పాస్ లకు అనుమతించడం జరుగుతుంది. డోనర్ పాసులు కావలసిన వారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తూ చేసుకువాలి, ప్రతీ పాస్ పై క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఉచిత దర్శనం క్యూ నిరంతరం కొనసాగుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే మంచి ఫలితాలు సాధించగలమన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించి రథసప్తమి వేడుకలు పండగ వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. భక్తులకు ఆసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చూడాలని, పుష్కరిణి పరిసరాల్లో లైటింగ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన వేడుకల్లో విధులు నిర్వహించిన అధికారులు, భక్తుల నుండి సలహాలు, సూచనలు తీసుకోని మరింత ఘనంగా వేడుకలు నిర్వహించాలనేదే ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతీ సంవత్సరం ఒక్కరోజు కార్యక్రమాలు నిర్వహించడం జరిగేది అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇది ప్రభుత్వ

కార్యక్రమం చేయడంతో మూడు రోజులు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు సూచనలు సలహాలు విన్న శాసనసభ్యులు మాట్లాడుతూ మీరు అందించిన ప్రతి సలహాలు సూచనకు అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని సామాన్య భక్తునికి సులభతరంగా దర్శనం అయ్యేలా చర్యలు చేపట్టడమే లక్ష్యం అన్నారు. మీడియా పాయింట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని. మీడియాకి లైవ్ లింక్ ఇవ్వడం జరుగుతుందని, ఆ ఒక్కరోజు భక్తులు చెప్పులు లేకుండా వస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులకు వాహనాలు పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, అలాగే వాష్ రూమ్స్, త్రాగు నీరు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సూర్యనారాయణ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు 2లక్షల పై చిలుకు లడ్డులు ఆలయప్రాంగణంలో ప్రసాదం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ఈఓ వై ల్. భద్రాజీ, మునిసిపల్ కమీషనర్ ప్రసాద్, జిల్లా గ్రామీణభివృద్ధి పథకం సంచాలకులు కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వి శ్రీధర్ రాజ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రాంగణం కోర్సులకు ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని ఎన్టీఆర్ నైపుణ్య శిక్షణా కేంద్రం (మహిళా ప్రాంగణం)లో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ పి.విమల గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్‌లలో చేరేందుకు పదో తరగతి ఉత్తీర్ణులు కావాలని, టైలరింగ్లో విద్యార్థతలు 8వ తరగతి చదవాలన్నారు. 18-40 వయసులోపు గల ఆసక్తిగల మహిళలు ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్లు 99485 30183, 74167 644195

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజీ టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 4 తేదీన బయాలజీ టాలెంట్ టెస్ట్ నిర్వ హిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం బెందాళం మల్లేశ్వరరావు తెలిపారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన 8, 9, 10వ తరగతి నుంచి ముగ్గురు విద్యార్థులు కలిసి ఒక టీంగా పాల్గొనాలని జీవశాస్త్ర ఫోరం మండల కన్వీనర్ యు.గిరిబాబు తెలియజేశారు.

ప్రభుత్వ పెన్షనర్లు ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్లు అంత ఫిబ్రవరి 28వ తేదీలోగా వారి లైఫ్ సర్టిఫికెట్లు అందించాలని రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురవరపు సిమ్మి నాయుడు, బొడ్డేపల్లి జనార్దన్ రావు తెలిపారు. ఎస్ టి ఓ సువర్ణ రాజు ఆదేశాల మేరకు ఫెన్షనర్స్ అసోసియేషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎస్‌టిఓ కార్యాలయం కు వచ్చి కానీ, ఏదైనా నెట్ సెంటర్ నుంచి గాని వారి మొబైల్ యాప్ ద్వారా కానీ ఇప్పటినుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా జీవన ధ్రువ పత్రాలు అందించాలని వివరించారు. టెన్షనర్ల సంఘం విన్నపాలు మేరకు ఎస్ టి ఓ కార్యాలయం కింది గదిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. వృద్ధాప్యం లో ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. వీరితోపాటు గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహన్ రావు, ట్రెజరర్ హెచ్ విసత్యనారాయణలు ఉన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం ఇచ్ఛాపురం నియోజకవర్గం జోనల్ క్రీడా గ్రిగ్స్ పోటీలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఉత్సాహాన్ని ఇస్తాయని క్రీడలను ప్రొఫెషనల్‌గా తీసుకోవాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముందుగా జాతీయ క్రీడాకారునికి క్రీడాజ్యోతి వెలిగించి ఇవ్వడం జరిగింది అనంతరం మీట్ ఓపెన్ అని ప్రకటించి వాలీబాల్ క్రీడను ప్రారంభించి జోనల్ గ్రిగ్స్ పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ బెహరా మురళీమోహనరావు, ఎంఈఓ ధనుంజయ మజ్జి, కె.చిట్టిబాబు, సర్పంచ్ లక్ష్మణరావు, మాజీ జెడ్పిటిసి రమేష్, రాష్ట్ర టెన్నికాయిట్ సెక్రటరీ తవితయ్య,రాష్ట్ర అథ్లెటిక్స్ టెక్నికల్ అఫీషియల్ హరిబాబు, జోన్ వన్ వ్యాయామ ఉపాధ్యాయుల ప్రెసిడెంట్ పద్మనాభరెడ్డి,హెచ్ఎం బి.మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఏ.మధు, రంగా రౌలో, మనీచంద్ర ప్రకాష్, బెందాళం తిరుమల కుమార్, బెందాళం సురేష్, ప్రగడ మణిబాబు, వజ్జ రంగారావు, ఎస్ఎంసి చైర్మన్ మోహన్రావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రబీలో రైతులు 'నువ్వు' పంట సాగు చేయాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : వరి పంటల అనంతరం రబీ సీజన్‌లో అపరాలు పంటల కోతల తర్వాత రైతులు నువ్వు పంటను సాగు చేయాలని మండల వ్యవసాయ శాఖాధికారి, కె.సునీత అన్నారు. గురువారం మండలం లోని సత్యవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతు సేవా కేంద్రంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి ఏ.ఓ, సునీత మాట్లాడుతూ అపరాలు పంటల్లో పురుగు ఉన్నట్లయితే నివారణకు మందులు పిచికారి చేయాలన్నారు. అలాగే నువ్వు విత్తనాలు కావాల్సిన రైతులు వారి గ్రామాల పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో రబీలో వరి పంటను సాగు చేయవద్దని, సాగునీరు నిలిపివేస్తామని ఇప్పటికే వంశధార అధికారులు తెలియచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు, ఆరంగి కోటేశ్వరరావు, వార్డు మెంబర్, యిప్పిలి నీలంరాజు, యగళ్ళ చిన్ననర్సునాయుడు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ కృషి చేయాలి

డైట్ పరిశీలకులు, జి.వి.రమణ

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని పాఠశాలల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని డైట్ పరిశీలకులు, జి.వి.రమణ అన్నారు. గురువారం స్థానిక సెయింట్ క్లారెట్ స్కూల్‌లో 83మంది పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పరిశీలకులు, రమణ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్నత స్థాయికి చెందిన పూర్వపు విద్యార్థులు పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తున్నారని, అలాంటి ముఖ్యమైన వ్యక్తులను కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కలిసి, విరాళాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.పిలు టి.సుధీర్, బి.తవుడు, రవికుమార్, సమగ్ర శిక్ష ఏఎంఓ, జనార్ధనరావు, ఏపిఓ, నళినీకాంత్, మండల విద్యాశాఖాధికారులు, యు.శాంతారావు, పి.దాలినాయుడు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలు మైక్రో ఫైనాన్స్ సంస్థల వలలో పడవద్దు : ఏపీఎం కూర్మారావు

విశాలాంధ్ర-మందస : గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోను మైక్రో ఫైనాన్స్ సంస్థల వలలో పడవద్దని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. గురువారం కొండలోగాం, కుసుమల పంచాయతీల్లో పర్యటిస్తూ టంగరాపుట్టి గ్రామంలో ఏర్పాటుచేసిన మహిళా సంఘాల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన మహిళా సంఘాలు పడవద్దని అన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన పడి అధిక వడ్డీలు చెల్లిస్తున్న విషయం తెలుసుకొని అక్కడ పనిచేస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలలో అంతర్గత అప్పులకు గతంలో బ్యాంకులు నిరాకరించడం వల్లే మైక్రో ఫైనాన్స్ సంస్థలు గ్రామాల్లో అప్పులు ఇస్తున్నాయని విషయాన్ని సిబ్బంది ద్వారా తెలుసుకొని బ్యాంకు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. స్వయంశక్తి సంఘాలల్లో ఐకమత్యం లేకపోతే షెడ్యూల్డ్ ప్రకారం సమావేశాలు లేక పంచసూత్రాలు పాటించని పరపతి లేని సంఘాలు అధిక వడ్డీలకు బలవుతున్నట్లు అన్నారు. సంఘం సేవింగ్స్ ఖాతాలో లక్షల కొలది నిధులు మూలుగుతున్న కొన్ని ప్రాంతాల్లో బ్యాంకుల సహకారం లేనందున మైక్రో ఫైనాన్స్ సంస్థల విచ్చల విడితనం పెరిగిపోయిందని, దానికి మీరు బలి కావాల్సిన అవసరం లేదని అన్నారు. మందసలో అన్ని బ్యాంకులు అప్పులకు అవకాశం కల్పిస్తున్నందున సభ్యురాలి అవసరం మేరకు గ్రూపు తీర్మాణం చేసి అప్పులు ఇప్పించమని సిబ్బంది ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ డేటా ఎంట్రీ ఆపరేటరు రాజారావు, క్లస్టర్ కోఆర్డినేటర్ స్వామినాయుడు, వివోఏలు జగబందు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

యాత్రికులకు ఐఆర్‌సిటిసి టూరిజం ప్యాకేజీ

విశాలాంధ్ర-ఆమదాలవలస : యాత్రికులకు ఐఆర్‌సిటిసి టూరిజం ప్యాకేజీ లను ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసింది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ వారి ప్రత్యేక ఎయిర్ ప్యాకేజీలను నడపనున్నట్లు ఐఆర్‌సిటిసి టూరిజం మోనిటర్ కే.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం విడుదల చేసిన ఆ ప్రకటనలో సుందర మైన కేరళ, మ్యాజికల్ మేఘాలయ వేర్వేరుగా ప్యాకేజీలు ప్రకటించారు. కేరళ ప్యాకేజీలో కొచ్చి, మున్నార్, కుమరకొమ్, అలేపి, తెక్కడి, త్రివేండ్రం తదితర ప్రాంతాల్లో దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు, సందర్శన స్థలాలను ఆరు రాత్రులు ఏడు పగల లు టూర్ ప్యాకేజ్ ఉంటుందని వివరించారు. జనవరి 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకు టూర్ ప్రోగ్రాం ఉంటుందని అన్నారు. విశాఖపట్నం, కొచ్చి, విశాఖపట్నం విమాన టిక్కెట్లు ఉంటాయని ఆ ప్రకటనలు వివరించారు. టిక్కెట్ ధర సింగిల్ ఆక్యుపెన్సీ రూ.64520/- డబుల్ ఆక్యుపెన్సి 45670/- త్రిబుల్ ఆక్యుఫెన్సీ 42890/- ధరలు ఉంటాయని వివరించారు. అలాగే మ్యాజికల్ మేఘాలయ ప్యాకేజీలో విశాఖపట్నం, గౌహతి, విశాఖపట్నం ఎయిర్లైన్స్ టికెట్ తో పాటు ఆరు రాత్రులు ఏడు రోజులు పగలు ప్రయాణం ఉంటుందని తెలిపారు. గౌహతి, చిరపుంజ, మావలింనాంగ్ ప్రదేశాల లోని పుణ్యక్షేత్రాలు ప్రత్యేక సందర్శన స్థలాలను తిలకించవచ్చని దీనికి ప్రతి వ్యక్తికి సింగిల్ ఆక్యుపెన్సీ 63635/- డబల్ ఆక్యుపెన్సి 46085/- త్రిబుల్ ఆక్యుపెన్సి44205/- ధరల ప్యాకేజీ ఉంటుంద న్నారు. ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 18వ తేదీ వర కు ఏడు రోజులు పాటు టూర్ ప్రోగ్రాం ఉంటుంద న్నారు. ఏసీ హోటల్ గదుల్లో విశ్రాంతి, అల్పా హారం, విందు స్థిరమైన ప్యాకేజీలతో ఉంటుందని వివరించారు. ప్రత్యేక ప్రాంతాల నుండి సుందర ప్రదే శానికి ముందుగా ఏర్పాటు చేసుకున్న ఏసి వాహ నాలతో ప్రదర్శనలకు తీసుకు వెళ్ళ నున్న ట్లు వివరించారు. విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుంచి ముందుగా టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులను తీసుకు వెళ్లనునట్లు వివరించారు. ఈ ప్యాకేజీలకు మరిన్ని వివరాల కొరకు చందన్ కుమార్92810 30748, సాయి ప్రసాద్ 92814 95847, వెంక టేశ్వరరావు 95501 66168 నంబర్‌లను సంప్రదించాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో రవీంద్రభారతి విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్రస్థాయి కిడ్స్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో సోంపేట రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు ఘనమైన ప్రతిభ సాధించారు. వెయ్యి మీటర్ల విభాగంలో బి.చాతన్ విరాట్ మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నాడు. బి.సిరివర్షిణి 2వ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ కైవసం చేసుకుంది. 400 మీటర్ల విభాగంలో సిరివర్షిణి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్‌ను, 200 మీటర్ల విభాగంలోను గోల్డ్ మెడల్ సాధించడం విశేషం. ఈసందర్భంగా పాఠశాల డీన్ వి.నాగ రాజు, ప్రిన్సిపాల్ కె.సింహాచలం, ఉపాధ్యాయ సిబ్బంది విజేతలను అభినందించారు.

సోంపేటలో యల్లా మృదంగ విన్యాసాలకు భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-సోంపేట : ప్రపంచ ప్రఖ్యాత మృదంగ విధ్వాంసుడు, ప్రపంచ దేశాల్లో వేలాది ప్రదర్శనలతో శ్రోతలను మంత్రముగ్దులను చేసే సంగీత కళాకారుడు పద్మశ్రీ యల్లా వెంకటేశ్వరరావు మృదంగ విన్యాసాలకు సోంపేటలో భారీ ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ నెల 4వ తేదీన సంస్కారభారతి విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించనున్న ఇటువంటి మహత్తర సంగీత కచేరి కార్యక్రమానికి శ్రీనిమ్మన పురుషోత్తం భాగవతార్ కళావేదిక ముస్తాబవుతుంది. శ్రీత్యాగరాజ స్వామి 176వ ఆరాధనోత్సవాల్లో భాగంగా సంగీత విద్వాన్ నిమ్మన పురుషోత్తం భాగవతార్, అలాగే సోంపేట ప్రముఖులు ఉల్ల కృష్ణమూర్తి సంస్మరణ సంగీత సభ పేరుతో ఈసంగీత కచేరి కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు సోంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు లీలారాణి దంపతులు గురువారం పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన మృదంగ విద్వాంసులు యల్లా వెంకటేశ్వర రావు కచేరి కార్యక్రమాన్ని సోంపేటలో 4వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఉదయం 8 గంటల నుంచి ప్రముఖ స్థానిక కళాకారులచే సంగీత విభావరి నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సభా కార్యక్రమం అలాగే సాయంత్రం యల్లా వెంకటేశ్వర రావుకు సన్మాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈప్రాంతీయులంతా ఇటువంటి కార్య క్రమంలో పాల్గొని ప్రఖ్యాత కళాకారుడు యల్లా వారి సంగీత కచేరిని ప్రత్యక్షంగా తిలకించాలని దాసు దంపతులు కోరారు. ఈ సందర్భంగా గురువారం కళావేదిక ప్రాంగణంలో ఆహ్వాన పత్రికలను ప్రముఖులతో కలిసి విడుదల చేశారు.

కమ్మ సిగడాం యాత్రపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం : ఉత్తరాంధ్ర ఇలావేల్పు కమ్మ సిగడాం శ్రీ మహాలక్ష్మి తల్లి జాతర ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు మూడురోజులు జరగనుందని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) అన్నారు. గురువారం మండలంలోని కమ్మసిగడాంలోని శ్రీమహాలక్ష్మితల్లి కమ్మవారి కళ్యాణ మండపంలో జాతర ఏర్పాట్లుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర సక్రమంగా జరిపించేందుకు కమిటీ సభ్యులు, కమ్మ కుటుంబ సభ్యులు సహకరించాలన్నారు. కల్చరల్ ప్రోగ్రాం, జాతర అభివృద్ధి తదితర పలు అంశాలు చర్చించారు. అనంతరం బిటి రోడ్డు నుంచి మహాలక్ష్మి తల్లి గుడి వరకు సి సి రోడ్డు వేసేందుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెలిచేటి రామకృష్ణ, వి.రాజరవిచంద్ర, వి.తేజ, వి.రాజశేఖర్, మన్నె లక్ష్మీప్రసాద్, వి.మురళీ, వి.సురేష్ కుమార్, వి.జె.ఎస్.ఎల్. పి.మౌళి, మన్నె కృష్ణానందం, మన్నె తాతీయులు, గురాల రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.